నవతెలంగాణ
వరంగల్
సోమవారం | జూన్ 3, 2024 | www.navatelangana.com

మహిళా ఉపాధి కోసం చర్యలు చేపట్టాలి

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

మహిళలకు ఉపాధి కల్పించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్య దర్శి నలిగంటి రత్నమాల అన్నారు.కరీమాబాద్‌లో నిర్వహించిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక రంగాలను ఆదుకుంటామని వ్యూహరచనలు చేయడం ఆహ్వానించదగినదన్నారు. అయినప్పటికీ, రాష్ట్రంలోని నూటికి ఎనభై శాతంగా ఉన్న పేద మధ్యతరగతి వర్గాలు, మహిళలు దశాబ్ద కాలంగా చేయడానికి పని లేక తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీసం తమ పిల్లలకు రోజుకు మూడు పూటల తిండి కూడా పెట్టే పరిస్థితి లేదన్నారు. గత పది ఏండ్లు గా చేయ డానికి ఎలాంటి ఉపాధి అవ కాశా లు లేక మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని అన్నారు. వీటిని ప్రభుత్వం పరిశీలించి పరిష్కార మార్గం చూపాలన్నారు. పిల్లలకు ఉపాధి అవకా శాలపై రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర అభివద్ధిలో భాగంగా డ్వాక్రా మహిళలు తమ పిల్లల నోళ్లు కట్టి డబ్బులు బ్యాం కులలో కూడబెడుతున్నారన్నారు. అయినా వీరికి వడ్డీ లేని రుణాలు ఇవ్వడంలో ప్రభుత్వం అలసత్వం చూపుతోందన్నారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి అవకాశా లు కల్పించనట్లయితే పెద్ద ఎత్తున రాబోయే కాలం లో ఆందోళనలు నిర్వ హిస్తామన్నారు. ఈ సభలో ఎండి బేగం, సరిత, స్వరూప, లక్ష్మక్క తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పించి చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ జాతీయ జెండాను ఆవిశ్కరించారు. తెలంగాణ ఉద్యమ రథ సారథి కేసీఆర్ కృషి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైందన్నారు. తెలంగాణ అమరవీరుల స్థూపం, తొగటి రాజ్‌కుమార్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు నివాళ్లర్పించారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్, తెలంగాణ విగ్రహానికి పూలమాలలు వేశారు. అమరుల త్యాగం చిరస్మనీయమని కొనియాడారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, జేఏవో, సానిటరీ ఇన్సిపెక్టర్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



'వాగ్దేవి' ఉపాధ్యాయులకు ఇంటి స్థలాల పంపిణీ

నవతెలంగాణ కాశిబుగ్గ

వాగ్దేవి టీచర్స్ కార్పొరేషన్ ద్వారా ఉపాధ్యాయులకు ఇంటి స్థలాలు పంపిణీ చేసినట్లు ల్యాండ్ కమిటీ ప్రెసిడెంట్ ఆకుతోట శ్రీనివాస్ తెలిపారు. వాగ్దేవి కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఒక సంఘంగా ఏర్పడి గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని స్తంభంపల్లి సమీపంలో రెండు ఎకరాల భూమి కొనుగోలు చేశారు. సంఘంలో సభ్యులైన 34మంది ఉపాధ్యాయులకు 150గజాల చొప్పున ఇంటి స్థలలను ఆదివారం పంపిణీ చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో వాగ్దేవి విద్యాసంస్థల గౌరవ అధ్యక్షుడు వేముల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి బజ్జూరి మహేంద్ర నాథ్, ఆర్థిక కార్యదర్శి గంప కేదారి, కరంచంద్, నంద్రే రఘు, పారుపాటి సుధాకర్ రెడ్డి, అనంతుల కుమారస్వామి పాల్గొన్నారు.



బీబీసీ చర్చి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

క్రిస్టియన్ కాలనీ లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అనుబంధ సంఘమైన లక్ష్మీపురం లోని బేతేస్త బాప్టిస్ట్ చర్చి నూతన కమిటీ (2024-26)ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీబీసీ చర్చ్ అధ్యక్షుడు సాల్మన్ ఆదేశాల మేరకు కార్యదర్శి కొల్లూరి రాజ్ కుమార్ సమక్షంలో మొదటిసారి ఎన్నికలు లేకుండా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా కొమ్ము రాజు, పోలెపాక ప్రసాద్, కోశాధికారిగా పోలేపాక సీతయ్య ఉప కార్యదర్శిగా పోలేపాక విల్సన్ ఉప కోశాధికారిగా కొమ్ము ప్రవీణ్ నిర్మాణ కమిటీ చైర్మన్ గా మంతెన రాజు ముఖ్య సలహాదారులుగా కొమ్ము జయదర్, జుపిటర్, జాషువా, తదితరులను ఎన్నుకున్నట్లు రాజ్ కుమార్ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం కీర్తిశేషులు కోదాటి పుల్లయ్య (పురుషోత్తమరావు) జ్ఞాపకార్థం వారి కుమారుడు కోదాటి రాజు-అంజలి దంపతులు తమవంతు సహాయంగా రూ.25,116ల నగదును ఆలయ కమిటీ నిర్వాహకులకు విరాళంగా అందజేశారు.

బస్సు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

డ్రైవర్‌పై కేసు నమోదు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అలంకానిపేటలో బస్సు ఎక్కుతుండగా బస్సు కదిలిన క్రమంలో బస్సు టైర్ల కింద పడి తీవ్ర గాయాల పాలైన వ్యక్తి ఆదివారం మతి చెందాడు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని వెంకటాపురంకు చెందిన ఎడ వెంకన్న (45) శనివారం అలంకానిపేటలోని బంధువుల ఇంట్లో శుభకార్యం వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో సాయంత్రం కేసముద్రం నుండి వస్తున్న బస్సునుఎక్కుతుండగా అట్టి బస్సు డ్రైవర్ పులి ఐలయ్య బస్సును నిర్లక్ష్యంగా నడపడం వల్ల ప్రమాదవశాత్తు ఎడ వెంకన్న కింద పడగా అతని కాళ్ల మీద నుంచి బస్సు వెళ్లగా ఎడ వెంకన్నకు తీవ్ర గాయాలు కాగా అతనిని ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించినారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి వెంకన్న చనిపోగా, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పులి ఐలయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్‌కు కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం

నవతెలంగాణ- చెన్నారావుపేట

మండల పరిధిలోని అక్కల్ చెడ గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ధోని స్వప్న విధులలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ పాఠశాలలో సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసే క్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తన అనుచరులతో జాతీయ జెండా ఎగురవేసే అధికారం, పాఠశాలకు వచ్చిన అభివద్ధి పనులు విషయంలో ఆమె పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ మాది అభివద్ధి పనులను మేమే చేపడుతాం అంటూ ఆమెను తోపుతూ వాగ్వాదానికి దిగారు. అక్కడే ఉన్న గ్రామ పెద్దలు ఇరువురిని సర్ది చెప్పడంతో ఈ విషయం సద్దుమణిగింది.

60ఏండ్ల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

60 ఏళ్ల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ప్రావీణ్య ను పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో వరంగల్ డిసిపి రవీం దర్, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, ట్రైనీ ఐపీఎస్ శుభం పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్

రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ లో గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ పి. ప్రావీణ్య, తదితరులు పూల మాలలు వేసి అమర వీరులను శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల శాసనసభ, పార్లమెంటు, శాసనమండలి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రక్రియకు సహకరించినవారికి ధన్యవాదాలు తెలిపారు.

కాశిబుగ్గ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం కాశిబుగ్గలోని నాలుగు సింహాల కూడలిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కుసుమ సతీష్, వన్నాల వెంకట రమణ, సముద్రాల పరమేశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.వరంగల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలను వెంకటరమ జంక్షన్ సమీపంలోని దయానంద కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ రామకూరి హేమంగని విద్యాధర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి, సయ్యద్ ఎజాజ్, మీసాల ప్రకాష్, వెంకటేశ్వర్లు, సదానందం, రవికుమార్, వసుంధర, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు. పలు డివిజన్లలో కార్పొరేటర్లు ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నర్సంపేట : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాన రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్థూపం ఎదుట అమరులకు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ క్లస్టర్ ఇన్చార్జి డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షులు గోనెల యువరాజు, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు నాగిశెట్టి పద్మ ప్రసాద్, దేవోజు తిరుమల, గద్దె రజిత చంద్రమౌళి, రామ సహాయం శ్రీదేవి, ఉఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగరవేసి అమరవీరులకు నివాళ్లరించారు.





బీజేపీ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, వడ్డెపెల్లి నర్సింహారాములు, కట్ల రామచంద్రారెడ్డి, పట్టణాధ్యక్షులు శీలం రాంబాబు, బాల్నె జగన్, వనపర్తి మల్లయ్య, దళిత మోర్చ జిల్లా కోకన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, యువ మోర్చ నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్, కొంకిస విగ్నేష్, కోమండ్ల సప్తగిరి, గూడూరు సందీప్ తదితర మండలాల నాయకులు పాల్గొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఆవిర్భవ దినోత్సవం నిర్వహించారు. మాధన్నపేట రోడ్డులోని సీపీఐ కాలనీలో జాతీయ జెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ ఎగరవేశారు. అమరవీరల త్యాగాలు స్మరించుకుంటూ ప్రత్యే రాష్ట్ర ఫలాలకై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, జిల్లా సమితి సభ్యులు గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, పాలక కవిత, ఇల్లందుల సాంబయ్య, మమత గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, వడ్లకొండ స్వామి, చిట్టే దేవేందర్, హంస మంజుల, సోములు అశోక్, అయితే శ్రీకల, మాతంగి సరేష్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. పోలీసుస్టేషన్‌తో పాటు అన్ని ప్రభుత్వ శాఖ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పర్వతగిరి మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం భారత్ పెట్రోల్ పంప్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తదుపరి అమరవీరుల స్థూపం చిత్ర పటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు.

వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ విజయసాగర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,శ్రీధర్,కౌన్సిలర్స్ సుధీర్, రామకష్ణ,రవీందర్,శ్రీనివాస్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. సోనియా గాంధీ దయవల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అమరవీరులను కాంగ్రెస్ పార్టీ గుండెల్లో పెట్టుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జ రవీందర్‌రెడ్డి అన్నారు.వర్ధన్నపేట మండలంలోని కట్రియాల లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అక్బర్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల సదయ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ చేతుల మీదుగా స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నారు.

రాయపర్తి : మండలంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కిషన్ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండీ నాయిమ్, రాజీవ్ గాంధీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి జాతీయ ప్రధాన ఆవిష్కరించారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు.

ఖానాపురం : మండలంలోని 20గ్రామ పంచాయతీల పరిధిలో, మండల కేంద్రంలో నెలకొన్న ప్రభుత్వ కార్యాలయాలలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు జెండా ఎగురవేసి తెలంగాణ గీతాన్ని ఆలపించారు. స్వరాష్ట్ర సాధనకై పోరాటాలలో పాల్గొని ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

నెక్కొండ : మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను గుర్తు చేసుకొని వారికి నివాళులు అర్పించారు.

రేపు మార్కెట్ పరిసర ప్రాంతాల్లో 144సెక్షన్ అమలు

- మామునూరు ఏసీపీ తిరుపతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్, భూపాలపల్లి, పరకాల, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఉన్నందున ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని మామునూరు ఏసిపి బి. తిరుపతి తెలిపారు. ఆదివారం ఏనుమాముల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మామునూరు ఏసిపి తిరుపతి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సందర్భంగా మార్కెట్‌లోకి రెవిన్యూ అధికారులు జిల్లా పోలీస్ అధికారులు ఎంపీ అభ్యర్థులకు ఏజెంట్లకు మున్సిపల్ సిబ్బందికి ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా పాత్రికేయులకు మాత్రమే అనుమతి ఉందన్నారు. 144సెక్షన్ అమల్లో ఉన్నందున మార్కెట్‌లోకి సామాన్య ప్రజలకు అనుమతి లేదన్నారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో సామాన్య ప్రజలు ఎవ్వరు కూడా గుమికుడి ఉండకూడదన్నారు. ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన డ్యూటీ పాస్ మరియు ఐడి కార్డ్ ఉన్న వారికి మాత్రమే మార్కెట్ సెకండ్ గేట్ (సుధాకర్ హెూటల్ ఎదురుగా) నుండి ప్రవేశం ఉంటుందన్నారు. కౌంటింగ్ హాల్లోకి అనుమతి ఉన్నవారు తమ వెంట తెచ్చుకున్న వాహనాలను మార్కెట్ లోని మిర్చి, పల్లి యార్డులలో క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. కౌంటింగ్ హాల్లోకి వచ్చే కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు, ఎంపీ అభ్యర్థులకు సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి



లేనందున వాటిని రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్‌నందు జమ చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది ఏజెంట్లు ఎంపీ అభ్యర్థులు తరచుగా కౌంటింగ్ హాల్ నుండి బయటికి రాకూడదని, వాటర్ బాటిల్ ఇతర స్నాక్స్ కౌంటింగ్ హాల్ కు తీసుకు వెళ్ళకూడదు అన్నారు. కాశీబుగ్గ నుండి మొగిలి చర్లకు వెళ్లే సామాన్య ప్రజల వాహనాలను బాలాజీ నగర్ చౌరస్తా నుండి 100 ఫీట్ల రోడ్డు ద్వారా నర్సంపేట మెయిన్ రోడ్డు వైపు వెళ్లాలని అదేవిధంగా రెడ్డిపాలెం జంక్షన్ నుండి కాశిబుగ్గ వైపు వచ్చే సామాన్య ప్రజల వాహనాలు రెడ్డిపాలెం జంక్షన్ నుండి వయా గొర్రెకుంట రోడ్ ద్వారా నర్సంపేట మెయిన్ రోడ్డు వైపు వెళ్లాలని సూచించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మన్నారు. సమావేశంలో సీఐ పులి రమేష్, ఎస్సైలు పోగుల శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

బల్దియాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన మేయర్

నవతెలంగాణ-వరంగల్

బల్దియాలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఎగురవేసి, వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ కరోనా సమయంలో పూర్తిస్థాయి సేవలు అందించిన సానిటేషన్ సిబ్బందిని అభినందించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మి, మరుపల్ల రవి,



సురేష్ జోషి, పల్లం పద్మ, బస్వరాజు కుమారస్వామి, ఈదురు అరుణ విక్టర్, గుండు చందన, దిడ్డి కుమారస్వామి, నల్ల స్వరూపారాణి, అరుణ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో అవినీతిపై విచారణ చేపట్టాలి

గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు కే లింగయ్య

నవతెలంగాణ - నెక్కొండ

టీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల పంపిణీలో జరిగిన అవినీతిపై స్థాయి నుండి కింది స్థాయి వరకు సమగ్ర విచారణ చేపట్టాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. నెక్కొండలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 జూన్ 20న గొర్రెల పంపిణీ ప్రారంభించించిందని, రాష్ట్రంలో 7,31,368 మంది గొల్లకురుమలను లబ్ధిదారులుగా ఎంపికచేసి ఇప్పటి వరకు ఆరు వేల కోట్లు ఖర్చు చేసి 4లక్షల మందికి గొర్రెలను పంపిణీ చేశారన్నారు. పంచిన గొర్రెల్లో నిబంధనలకు విరుద్ధంగా ముసలి గొర్రెలు, పొట్టేలు పంపిణీ చేయలేదని, చిన్న పిల్లలు, నాసిరకం గొర్రెలు గొల్లకురుమలకు కట్టబెట్టి ఆర్థికంగా నష్టపరచి వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగపర్చారన్నారు. రెండో విడుతలో మధ్య దళారీలకు ఉపయోగపడుతుందని, తమ సంఘం ఆధ్వర్యంలో అక్రమాలపై ఆధారాలతో సహా ఆనాటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పశుసంవర్ధక శాఖ రాష్ట్ర అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిపై విచారణ చేపట్టడం స్వాగతిస్తున్నామని, పథకం ప్రారంభం నుండి ఇప్పటి వరకు జరిగిన మొత్తం పంపిణీపై క్షేత్రస్థాయి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డి.డి.లు తీసి రెండేండ్లుగా వేచి చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 90 రోజుల్లో రెండో విడుత గొర్రెల పంపిణీ పూర్తి చేస్తామని తమ మేనిఫెస్టోలో పొందు పరిచారని కాని ప్రస్తుతం ఆ డి.డి.లు వాపస్ తీసుకొమ్మని అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. అవినీతి పేరుతో ప్రభుత్వం ఈ పథకాన్ని చెత్తబుట్టలో వేసి తమ వాగ్దానాన్ని విస్మరించాలని చూస్తుండటం సరైందికాదన్నారు. అమలు చేసి చూపించాలి కానీ మోసం చేయాలని చూస్తే గొల్లకురుమల నుండి వ్యతిరేకత తప్పదని లింగయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ప్రభుత్వ పాఠశాల పదో తరగతి టాపర్లకు సన్మానం

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నడికుడ మండల కేంద్రంలోని ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో 10వ తరగతి అత్యధిక ఉత్తీర్ణత పొందిన విద్యార్థులను నడికుడ మండల తహసీల్దార్ నాగరాజు ఘనంగా సన్మానించారు. మామిడి హిందు 9.5, రామగిరి శ్రీజ.8.7, కామాద్రి ప్రశాంతి 8.5 అత్యధిక ఉత్తీర్ణత సాధించగా ముగ్గురు విద్యార్థినిలను తహసిల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఉదయం స్నాక్స్ ఇప్పించారు. సన్మానించిన తహసీల్దార్‌కు విద్యార్థినీలు కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ హేమానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, విద్యా కమిటీ చైర్మన్ తాళ్లపల్లి ప్రశాంతి, ఉపాధ్యాయులు రజిత, నరసయ్య, సునీత, పుష్ప, శ్రీనివాస్, జయ, సుమలత, తిరుపతయ్య, శివ, చేతన్, రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో నేడు ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-వరంగల్

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసు న్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడోక ప్రకటనలో తెలి పారు.అధికారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

బల్దియాలో ప్రజావాణి రద్దు

జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యా లయంలో నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తు న్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే నేడోక ప్రకటన లో తెలిపారు. లోకసభ ఎన్నికల కౌంటింగ్ పుర స్కరించుకుని అధికారులు, సిబ్బంది విధుల్లో నిమగ్నమై ఉన్నందున కార్యక్రమాన్ని తాత్కాలికం గా రద్దు చేస్తున్నట్లు చేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంపై తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సీపీఐ జిల్లా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. తొలుత హనుమకొండ అదాలత్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్ల పూర్తయిన సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన పార్టీలను, సంఘాలను గుర్తించాలన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని, ఉద్యమకాలంలో తెలంగాణ కోసం అమరులైన ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గడిచిన పదేళ్లలో అప్పటి ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్,వమునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, కొట్టెపాక రవి, ఏశబోయిన శ్రీనివాస్, బాషబోయిన సంతోష్, కండె నర్సయ్య, బత్తిని సదానందం, పూర్ణ చందర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

వ్యవసాయాధికారి గంగా జమున

నవతెలంగాణ-శాయంపేట

విత్తనాలను ఎమ్మార్పీ ధరలకు మించి అధిక ధరలకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కే. గంగా జమున విత్తన డీలర్లను హెచ్చరించారు. మండల కేంద్రంలోని భాస్కర ఫర్టిలైజర్ షాపును ఆదివారం ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోజువారి క్రయవిక్రయ అంశాలను రిజిస్టర్‌లో పొందుపరచుటకు, రైతులు తీసుకున్న విత్తనాలకు రసీదు ఇచ్చుటకు, రోజు వారి విత్తన కొనుగోలుకు సంబంధించి పూర్తి వివరాలను రిజిస్టర్లో పొందు పరచాలని సూచించారు. స్టాకు బోర్డు, ధరల పట్టిక షాప్ ముందు రైతులకు కనబడేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మండలంలోని ఏ విత్తన డీలర్ అయిన నిర్ణయించబడిన ఎమ్మార్పీ రేటు రూ.864 మించి తీసుకున్నట్లయితే వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.



కఠిన సేవా పథకాన్ని అందుకున్న సీఐ

నవతెలంగాణ-శాయంపేట


శాయంపేట సర్కిల్ సిఐగా పని చేస్తున్న రంజిత్‌రావు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా కఠిన సేవా పథకాన్ని అందుకున్నారు. ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్‌ఝా తన చేతుల మీదుగా కఠిన సేవాపథకాన్ని అందించారు. విధి నిర్వాహణలో రాణించే పోలీసు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన సేవాపతకాన్ని అందజేస్తోంది. మంచిర్యాల పట్టణ ప్రాంతానికి చెందిన రంజిత్‌రావు 2012లో ఎస్ఐగా పోలీసు శాఖలో చేరాడు. 12ఏండ్లు వివిధ జిల్లాల్లో సమర్థవంతంగా పని చేసి ప్రస్తుతం శాయంపేట సర్కిల్ సీఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఐ రంజిత్ రావుకు 2024 సంవత్సరానికి గాను అవార్డును అందుకున్నారు. కఠిన సేవా పథకాన్ని అందుకున్న సీఐ రంజిత్ రావు ను పరకాల ఏసిపి కిషోర్ కుమార్, ఎస్సై ప్రమోద్ కుమార్, పోలీస్ సిబ్బంది అభినందించారు.



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

నవతెలంగాణ-శాయంపేట

పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 సంవత్సరంలో 10వ తరగతిలో తడుక అక్షయ, జక్కుల అభినయ్, చింతల అర్చనలు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. అయితే అదే గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కొండా ఆనందం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు-పావని దంపతులు ఒక్కొక్క విద్యార్థికి రూ.3,500నగదు ప్రోత్సాకాన్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. కార్యక్రమంలో కొండా యశోద, కవిత కుమారస్వామి, వాణి విజయ్ కుమార్, శ్వేత శ్రీధర్, మోహిని రమేష్, చందా కొమురయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసర్ల చంద్రమౌళి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అన్న వసంత, అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన పీఏసీఎస్ చైర్మెన్

నవతెలంగాణ-ఆత్మకూరు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని ఆదివారం పరకాల క్యాంప్ కార్యాలయానికి వచ్చారు.ఈ సందర్భంగా ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా నాయకులు కక్కెర్ల రాజు, మాజీ ఎంపీటీసీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్‌రెడ్డి, తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ మిర్యాల కుమార్, అల్వాల రవి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల కొవ్వత్తుల ర్యాలీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ అమరులకు నివాళులర్పిస్తూ గన్‌పార్క్ అమరవీరుల స్తూపం నుంచి ట్యాంక్ బండ్ అమర జ్యోతి వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. వారితో పాటు కింద మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, ఇండ్ల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు బీరెల్లి భరత్ కుమార్‌రెడ్డి, జోరిక రమేష్, బండి రజనీకుమార్, పులి రజినీకాంత్,పోలేపల్లి రామ్మూర్తి, దర్శన్‌సింగ్, ప్రశాంత్ పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







అమరవీరులకు కలెక్టర్ ఘన నివాళులు

నవతెలంగాణ-సుబేదారి/హన్మకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ నివాళులు అర్పించారు. ఉదయం 9గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)రాధిక గుప్త, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్‌రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా తెలంగాణా తల్లి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, సీసీసీ సభ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌రావు, ఈవీ శ్రీనివాస్‌రావు, మొహమ్మద్ అంకుష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి సుబేదారిలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద నివాళులు అర్పించారు . నక్కలగుట్ట లోని కార్పొరేట్ కార్యాలయంలో విజిలెన్స్ విభాగం నేతత్వంలో సీఎండీ వందనం సమర్పించారు. తదనంతరం జాతీయ జెండాను సీఎండీ ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. తర్వాత విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల అమరుల స్థూపం వద్ద పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినందుకు 144మంది ఉద్యోగులకు ప్రశంశ పత్రాలను అందచేశారు. అనంతరం సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్ బి.అశోక్ కుమార్, ఇంచార్జి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ టి.సదర్‌లాల్, ఇంచార్జి డైరెక్టర్ ఆపరేషన్ మోహన్ రావు, ఇంచార్జి ఫైనాన్స్ తిరుపతిరెడ్డి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్ధన్, సీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఉద్యోగులకు రాజేందర్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నేతలు పాల్గొన్నారు.

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ బాబు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పరకాల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీకిషోర్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సోద అనితరామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీవో, ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపాలిటీ కార్యాలయంలో, లేబర్ కార్యాలయంలో, ప్రైవేటు కార్యాలయంలో సైతం జాతీయ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

శాయంపేట : మండల పరిధిలోని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్, పీహెచ్‌సీ, ప్రభుత్వ కళాశాల, వసతి గృహాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అమరవీరుల త్యాగాలను కొనియాడారు.

ధర్మసాగర్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల, ప్రజల మధ్య జాతీయ పతాకం ఆవిష్కరణ జరిపి తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేస్తూ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి ఉద్యమంలో అమరుల త్యాగాన్ని స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడ్డ సోనియమ్మ నాయకత్వ తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, వివిధ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరు మండలంలోని ఆయా గ్రామాలలో పలు కూడళ్లు, ప్రభుత్వ, కార్యాలయాలలో, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, వివిధ రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంతో పాటు పోలీసుస్టేషన్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ముఖ్య కూడళ్లలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఆత్మకూరు : మండలంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో మూడు రంగుల జెండాను ఎగురవేశారు.తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సై, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతగట్టులో జాతీయ జెండాకు అవమానం

పశు ఉప వైద్యశాల ఆవరణలో ఘటన

గతంలోనూ ఎన్నికల కోడ్ ఉల్లంఘన పేరుతో అవమానం

ఉద్దేశ పూర్వకంగానే పునరావతం అవుతున్న ఘటనలు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉద్యోగి

నవ తెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టు పశుఉప వైద్యశాల అవరనలో ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణలో అపశతి చోటు చేసుకుంది. సంబంధిత వైద్య సిబ్బంది పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు పతాకాన్ని కిందికి దించి అవమానపర్చినట్లు సంబంధిత ఉద్యోగి ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఎన్నికల సందర్భంగా పశు ఉప వైద్యశాల అవరనలో గోడలకి పార్టీ పోస్టర్లు అంటించి ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడినట్లు సంబంధిత ఉద్యోగి కాకతీయ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశారు. ఆ ఘటన మరువక ముందే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని అవమాన పర్చిన ఘటన స్థానికులను విస్మయానికి గురి చేస్తోంది. కేవలం పశు ఉప వైద్యశాలలో పని చేస్తున్న సిబ్బందికి గిట్టని వారే పదే పదే ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారా? లేక సంఘ విద్రోహ శక్తులు చేస్తున్న పనా పోలీసులు తేల్చాల్సి ఉంది. ఈ విషయంలో వరంగల్ నగర పోలీసు కమీషనర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.



ఆవిష్కరించిన అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు

టీఎన్జీవోస్ సమస్యలను పరిష్కరించాలి

టీఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి కోరారు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మిన్స్ట్రేషన్ హైదారాబాద్ దష్టికి తీసుకు వెళ్లినట్టు రవి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యోగులకు రావాల్సి పెండింగ్ 4డీఏ లు వెంటనే విడుదల చేయాలని, ఒకే చోట మూడేండ్లు పని చేస్తున్న అన్ని క్యాడర్ల నాన్ గెజిటెడ్ ఉద్యోగులను సాధారణ బదిలీలు చేయాలని అన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులుగా పని చేసిన వారు "స్కేల్ పోస్ట్ పొంది రికార్డు అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ స బార్డినేట్, చైన్‌మెన్, వాచ్ మెన్ లుగా నియామకమై మళ్లీ అదే మండలాలలో పోస్టింగ్‌లు తీసుకొని పనిచేస్తున్న వారిని వెంటనే జిల్లాల మార్పిడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగికి డివిజన్ లేదా జిల్లా కేంద్రాలలో నివాస స్థలాలు కేటాయించాలని, గ్రామ స్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయాలన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలలో క్రమశిక్షణ చర్యల విభాగములో పెండింగ్ లో ఉన్న ఫైల్లను వెంటనే విచారణ జరిపి క్లియర్ చేసి ఉద్యోగులకు రావలసిన అన్ని బెన్ఫిట్స్ అందించే విధంగా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, పీసీసీ సభ్యులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డితో కలిసి పరామర్శించారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్య కుమారస్వామి (రాజు) మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ భయ తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భయ్యా మల్లికాంబ, పులిశేరు సమ్మయ్య, వల్లాల సత్యమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థికసహాయం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు వెన్నంటుండి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటమన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ముందు వారికి అండగా నిలుస్తామని మనోధైర్యం కల్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూర్ పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన వంశీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుని ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొరం వంశీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాంశెట్టి మౌనికకు ఉత్తమ ఏఈ అవార్డు

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హన్మకొండ సర్కిల్ నుంచి హసన్‌పర్తి సెక్షన్ ఏఈ రాంశెట్టి మౌనిక ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కె.వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఏఈ అవార్డ్ అందుకున్నారు.

సేవా పథకాన్ని పొందిన సుబేదారి ఎస్సై

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



జూన్ 2తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవ సందర్భంగా ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యా లయంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా సుబేదారి ఎస్సై మొహమ్మద్ గాలిబ్ సేవా పథకాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై గాలికి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

'బాపు రావాలని తల్లడిల్లిన తెలంగాణ' గీతం ఆవిష్కరణ

నవతెలంగాణ-నడికూడ



బాపు రావాలని తల్లడిల్లన తెలంగాణ గీతాన్ని ఆవిష్కరించిన వరికోల్ ముద్దుబిడ్డ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి. నడికూడ మండలంలోని వరికోల్ గ్రామానికి చెందిన రామంచ సుమన్ రాసిన బాపు కెసిఆర్ సీఎం కావాలని పాటను తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఆదివారం హైదరాబాద్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ గీతాన్ని రాజేందర్ రామంచ, పులుకుర్తి రాజేందర్, బుచ్చన్న మహర్షి, సుమన్ ఆలపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ పోచంపల్లి అభిమానులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

తహశీల్దారు చల్లా ప్రసాద్

నవతెలంగాణ-హసన్‌పర్తి



నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవని తహశీల్దారు చల్ల ప్రసాద్ హెచ్చ రించారు. మండలంలోని వంగపహాడ్, బైరాన్‌పల్లి గ్రామాలలో విత్త నాల డీలర్ల దుకాణాలను మండల టాస్క్‌ఫోర్స్ టీమ్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్, తహశీల్దారు చల్ల ప్రసాద్ ఈ తనిఖీల్లో పాల్గొని ఆయా షాపుల్లోని స్టాక్ రిజిస్ట్రార్, బిల్ బుక్స్, స్టాక్ బోర్డులను పరిశీలించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇన్‌స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్మితే కేసులు నమోదు చేస్తామన్నారు. తహశీల్దారు చల్ల ప్రసాద్ మాట్లాడుతూ విత్తనాలను ఎమ్మార్పి రేటు కంటే అధిక ధరలకు విక్రయిస్తే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా స్టాక్ రిజిస్ట్రార్, నిల్వలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో వంగపహాడ్, బైరాన్‌పల్లి గ్రామల విత్తన దుకాణదారులు, డీలర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం జూన్ 3, 2024 www.navatelangana.com

తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య

నవతెలంగాణ-జనగామ

నిజాయితీగా పని చేస్తున్న బీసీ సంక్షేమం, టాడీ కార్పొరేషన్ చైర్మన్, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, గ్రూప్-1 అధికారి మల్లయ్యల పైతప్పుడు ఆరోపణలు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్న వారిపై ఏలాంటి ఆధారాలు లేకుండా ఒక పత్రికలో, యూట్యూబ్ చానల్లో ఊహాజనిత వార్తలు ఇవ్వడం సరైంది కాదని అన్నారు. ఈ అధికారులు సర్వశిక్ష అభియాన్‌లో రూ. 2400 కోట్ల కుంభకోణం చేయడానికి భారీ స్కెచ్ వేసినట్లు ఆరోపణలు సరైనవి కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇచ్చే ఈ బడ్జెట్ రాక ముందే వచ్చిన తర్వాత కాజేయడానికి చూస్తున్నారని అనడంవారి అవివేకం అని విమర్శించారు. తప్పు చేస్తే ఆధారాలతో బయట పెట్టాలని, కానీ



ఊహాజనిత వార్తలు రాసి నిజాయితీ పరులైన ఆఫీసర్‌లని నిందిస్తే సభ్య సమాజం క్షమించదని అన్నారు. ఈ తప్పుడు వార్తలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ గల అధికారులపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు కమ్మగాని నాగన్న, కమ్మగాని రమేష్, జొన్నగొని శ్రీనివాస్, పరిధిల భాస్కర్,నాయకులు బసవగాని మహేందర్, వడ్లకొండ వెంకటేష్, యాదండ్ల పరంధామ, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర ఆంజనేయులు, భీమగోని శ్రీధర్, పాముకుంట్ల కృష్ణమూర్తి, మార్క ఉపేందర్, దూడల నాగయ్య, బండపల్లి శంకరయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గూడ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



అవతరణ వేడుకలకు జిల్లా ఉద్యమకారులు

నవతెలంగాణ-జనగామ

జనగాం జిల్లా నుండి ఆనాటి తొలి దశ, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఆదివారం హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు జనగాం జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు వెళుతున్న ప్రత్యేక బస్సులను రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్ర అవతరణ ఉత్సవాలు, సాయంత్రం ట్యాంక్ బండ్ మీద జరిగిన సంస్కృతిక ఉత్సవాలలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నాటి ఉద్యమ జేఏసీ కార్యాచరణలో పాల్గొన్న స్మృతులను గుర్తు చేసుకుంటూ ఈ దశాబ్ది ఉత్సవాలలో ఉద్యమకారులను భాగస్వామ్యం చేసినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులతో పాటు ప్రభుత్వం నుండి పింఛన్ లాంటి సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రత్యేక కేటగిరీలో అర్హులుగా చేసి గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు కాసాని ఉపేందర్, మోర్తాల ప్రభాకర్, ఎండబట్ల భాస్కర్, మహేష్, రమేష్, రాజేందర్, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘనపురం : హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ వేడుకలలో లింగాల గణపురం మండలంలోని నాటి తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎదునూరి వీరన్న, గవ్వల మల్లేష్, నర్సింగ రామకృష్ణ, చౌదర్పల్లి శేఖర్, నర్రా సుదర్శన్ రెడ్డి, చౌదర్పల్లి భాస్కర్,నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య, ఎనగందుల ఉమాపతి, కెల్లెపు లక్ష్మీనారాయణ, రంపె కుమార్, రాగల్ల నరేష్, సిరిమల్ల శ్రీనివాస్, పుట్ట సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

విద్యా సంస్థలు ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తూ, ఇంటర్నేషనల్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఇ పేరిట విద్యనందిస్తామని, తప్పుడు ప్రచారం చేస్తు, అడ్డదిడ్డంగా పేద తలిదండ్రుల సొమ్మును దండుకుంటున్న విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు తరుణ్ డిమాండ్ చేశారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకూ ప్రైయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల నిర్వాహకులు చెలరేగిపోతున్నారని, పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల రూ.50వేల నుండి రూ. 2లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చేయాల్సిన అవసరముందన్నారు. ఇంటర్నేషనల్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఇ లాంటి పేర్లను ప్రచారం చేస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలన్నారు. సంస్థల ఫీజులను ప్రతీ ఏటా ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి సరైన కారణాలు ఉన్నప్పుడు మాత్రమే నిర్వహణ ఖర్చులు 15శాతం మించకుండా పెంచుకునేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులను తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, జిల్లా స్థాయిలో కలెక్టర్, జడ్జి కమిటీ సభ్యులుగా ఏర్పాటై జిల్లా ఫీజు రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే వ్యవస్థ ఉండాలని పేర్కొన్నారు. పాఠశాలలను దుకాణాలుగా మార్చేసి, బెల్ట్, పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని, విద్యా శాఖ అధికారులు నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్, ఆర్య సుమన్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల పరిధిలోని పోచన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 20 సంవత్సరాల తర్వాత పాఠశాలలో తమతో పాటు చదివిన విద్యార్థులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి స్వప్న, మామిడి సురేష్, పోతుల శోభ, జూకంటి గణేష్, ఆకుల వెంకటేష్, కానుగంటి వెంకటేష్, ముదాం తిరుమల్, సీహెచ్.సుమన్, పరమేశ్వరి, కవిత, ఉమారాణి, రమేష్, సిద్ధి రాములు, తోటి స్నేహితులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లిని మరిచి ఆవిర్భావ వేడుకలు

- జనసేన ఇంచార్జ్ గాదె పృథ్వి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అధికార, ప్రతిపక్షపార్టీలు తెలంగాణతల్లిని విస్మరించడం బాధాకరమని, తల్లిని మరచి తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరపడం ఏంటని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జనసైనికులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పృథ్వీ మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కనీసం పూలమాల కూడా వేయకుండా తెలంగాణతల్లిని అవమానించారన్నారు. నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లిని విస్మరించడం సరికాదన్నారు. అధికారం కోసమే తప్ప కడియం, రాజయ్యలకు ఆత్మగౌరవం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, అక్కనపల్లి సాయి, రాజేష్, బన్నీ, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆర్థిక పురోభివృద్ధి దిశలో జనగామ : కలెక్టర్











నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో వచ్చే వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడి, పంటలు కలకలలాడుతూ ఉండాలని, రైతులకు మంచి జరిగి ఆర్థికంగా పురోగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నామని కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరికి హృదయపూర్వక తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపడం కోసం మనందరం సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఆరు దశాబ్దాల పాటు జరిగిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకుంటూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని, ఇది మన తెలంగాణ ప్రజలకు గర్వకారణమన్నామని అన్నారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రగతి సాధిస్తున్నారన్నారు. ఇటీవల శాసనసభ, పార్లమెంటు, శాసన మండలి ఎన్నికల ప్రక్రియకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మనందరం కలసికట్టుగా అంకితభావంతో పనిచేసి అమరుల త్యాగాలకు గుర్తింపు తీసుకొద్దామన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సీతారాం, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, జిల్లా సహకార శాఖ అధికారి వై.రాజేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి త్రివర్ణ పతాకం ఎగురవేశారు. అలాగే అమర వీరుల స్థూపానికి పూల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చి నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను తీర్చిన సోనియమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని తెలంగాణ ప్రజానీకం కోరుకుంటున్నారని తెలుసుకొని, తెలంగాణ బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేసి తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని పోరాటాన్ని గౌరవించడం ఘనత సోనియా గాంధీదేనని అన్నారు. అలాగే తెచ్చుకున్న తెలంగాణ 10 సంవత్సరాల పాటు అభివృద్ధికి నోచుకోకుండా ప్రకటనలకు, ప్రలోభాలకు గురైంది తప్ప ఏ లక్ష్యం కోసం తెలంగాణ రాష్ట్రం కోరుకున్నారో ప్రజలు ఆ లక్ష్యం నెరవేరడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్ర మిచ్చిన తల్లి సోనియా గాంధీ నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుంది అని తెలిసి తెలంగాణ ప్రజానీకం అత్యధిక సీట్లు ఇచ్చి ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సాధించుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ముఖ్య నాయకులు డాక్టర్ రాజమౌళి, సర్వల నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మేడ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు గంగం నర్సింహా రెడ్డి, వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్ధి రాములు, బొట్ల నర్సింగరావు, జిల్లా మండలాధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బచన్నపేట మండలాధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, నర్మెట్ట మండలాధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాఫర్ షరీఫ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, 16వ వార్డు కౌన్సిలర్ గాదపాక రామచందర్, బోట్ల శ్రీను, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ కృష్ణన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కమలాకర్ యాదవ్, మహిళా నాయకురాలు చొల్లేటి వనజా, మైనార్టీ నాయకురాలు మున్నీ బేగం, ఉమా మహేశ్వరి, వేమల్ల పద్మ,ధర్మ గోవర్ధన్ రెడ్డి, గనిపాక మహేందర్, తుపాకుల రాములు, గాజె అనిల్, మిద్దేపాక సిద్దులు, శివరాత్రి కుమార్, సుదగని కృష్ణ, కుర్రెముల రవి,యాదగిరి, జాయ మల్లేష్, వేముల మల్లేష్, వంశిధర్, బ్యుంగి భాస్కర్, కట్ట క్రిష్ణ, దాసరి శేఖర్, నిషికాంత్ రెడ్డి, వార్డు అధ్యక్షులు జనార్ధన్, సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, మల్లేష్, ఉపేందర్, కందుకూరి కైలాసం, మిద్దపాక స్టాలిన్, కమాల్, ఇస్మాయిల్, యాదగిరి, తొర్నల వెంకన్న, బోరెల్లి సిద్దులు, సోముల సోమయ్య, మార్గం రవి, చింతకింది నరేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజా పాలనతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

పాలకుర్తి : తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తూ అభివృద్ధిలో ముందుకు సాగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. 2023 లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సికింద్రాబాద్‌లో గల పేరడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలనతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని అన్నారు.

తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రభుత్వ కార్యాలయాల ముందు త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ తీరందాస్ వెంకటేశం,ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో రాములు,కాంగ్రెస్‌కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాలకుర్తి రైతు వేదిక ముందు వ్యవసాయ శాఖ పాలకుర్తి డివిజన్ ఉప సంచాలకులు అజ్మీర పరిశోధన నాయక్, మిషన్ భగీరథ కార్యాలయం ముందు డిఇ సంధ్య, పోలీస్‌స్టేషన్లో సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి రవి రాథోడ్, ఎక్సైజ్ కార్యాలయం ముందు ఎక్సైజ్ శాఖ సీఐ సంతోష్ రెడ్డి, ఐలమ్మ మార్కెట్లో మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ దేవస్థాన కార్యాలయంలో ఈవో లక్ష్మి ప్రసన్న, విద్య మానవ వనరుల శాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్, సుధా టెక్నో స్కూల్‌లో పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్, సిద్ధార్థ విద్యాలయంలో కరస్పాండెంట్ జక్కుల రవీందర్, ప్రగతి విద్యాలయంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేష్ శ్వరరావు, మండలంలోని గ్రామపంచాయతీల ముందు గ్రామాల ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, ఎస్ఐలు మోడం సాయి ప్రసన్నకుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక నర్మెట్ట మండల ప్రజాపరిషత్ ఆవరణలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ నాయక్, ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ అరవింద్ చౌదరి, నర్మెట్ట-2 ఎంపీటీసీ ముక్కెర యాదమ్మ రామస్వామి, ఏపీఎం రవి, ఏఆర్ఐ సాయిబాబా, జూనియర్ అసిస్టెంట్ రవిచంద్ర, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు ఎల్లబోయిన నరేష్, నాయకులు పన్నీరు అరవింద్, సీసీలు యాదయ్య, కుమార్, సీఏలు, మహిళా సంఘాల వారు, సిబ్బంది రమేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండల కేంద్రంలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పలు గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించి ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జొన్నగొని అరిత సుదర్శన్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : నియోజక వర్గ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్టు ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, జాతీయ గేయలాపన చేశారు. డివిజన్ కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేట్ కార్యాలయాలు, అన్ని రంగాల వారు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండలం కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలో భాగంగా జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఎంపిడిఓ, ఎమ్మార్వో, మహిళా సంఘం కార్యాలయం, మండల కాంగ్రెస్ పార్టీ, పాక్స్ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి





తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తోట రవీందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గొంది వాణశ్రీ, పిఎసిఎస్ కార్యాలయంలో సీఈవో కరిమిళ్ళ స్వాతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఐలయ్య, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ రణధీరు, తాడ్వాయి ఏహెచ్ఎస్ హెచ్ఎం పద్మ, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ రంజిత్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు దేవేందర్, మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ యువజన సంఘాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, మండల అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలకు తాడ్వాయి ఉద్యమకారులు

నవతెలంగాణ-తాడ్వాయి



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ఉద్యమకారులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానం తెలిపింది. అందులో భాగంగా తాడ్వాయి మండలం నుండి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన జెఏసి నాయకులు కాక సమ్మయ్య, ఎట్టి సారయ్య, పత్తి గోపాల్ రెడ్డి, దేగల సలేందర్, బండారు చంద్రయ్య హైదరాబాదులో జరిగే దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్‌కు వెళ్లలేని కొంతమంది ఉద్యమకారులు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం జరుగు ఉత్సవాలకు హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చి ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమకారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అనారోగ్యంతో ఎంపీటీసీ సభ్యురాలు మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అనారోగ్యంతో వెల్లికట్టే ఎంపీటీసీ సభ్యురాలు బత్తుల మల్లమ్మ (90) ఆదివారం మృతి చెందారు. గత ఎన్నికల్లో ఎంపీటీసీ సభ్యురాలుగా వెళ్లికట్టే గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతదేహానికి పూలమాల వేసి నివాళలర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, నాయకులు, సహచర ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో అధికారులు ఎంపీటీసీ సభ్యురాలికి నివాళులర్పించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో 25 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులంతా ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఒకరినొకరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వేడుకలకు పాఠశాల వ్యవస్థాపకులు కేతిరెడ్డి సమ్మిరెడ్డి, చాణక్య రెడ్డి, ప్రస్తుత పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోళ్ళ సురేష్ యాదవ్, లెక్కల సుధాకర్ రెడ్డి, తుమ్మ అనిల్, లక్కాకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- విశ్రాంత ఉపాధ్యాయుడు నాగయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని విశ్రాంత ఉపాధ్యాయుడు దారి నాగయ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రపతిగా పనిచేసిన అబ్దుల్ కలాం, రాధాకృష్ణ లాంటి గొప్ప మహానుభావులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈ దేశానికి సేవ చేశారని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. మండలంలోని బమ్మెర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలుగా జీడి వైష్ణవికి రూ.5 వేలు, ఆలకుంట్ల రమ్యకు రూ.3 వేలు, శివరాత్రి పూజకు రూ.2 వేలు, ఎన్ఎంఎంఎస్‌లో విజయం సాధించిన విద్యార్థినీ ఆలకుంట్ల కీర్తనకు రూ.1000 నగదు ప్రోత్సాహకాలను నాగయ్య అందజేశారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులందరికీ ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.రామ్మోహన్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విశాలక్ష్మి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్వేంకటేశర్లు, ఉదయశ్రీ, ఎండి.యాకుబ్ పాషా, ఓంకార చారి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జి.శౌరీలు, దేవగిరి సూర్యప్రకాష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూలమ్మకు నివాళులు అర్పించిన బలరాం నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బైరు రాజు, గోపి, శ్రీను తల్లి దశదినకర్మకు మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హాజరై చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా నాయకులు గంట సంజీవరెడ్డి, బండారు దయాకర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, ఇనుగుర్తి మండలాధ్యక్షులు కూరెల్లి సతీష్, గ్రామాధ్యక్షుడు నూకుల వెంకటేశ్వర్లు, తండా వెంకటేశ్వర్లు, ఎండీ అయూబ్ ఖాన్, బండారు సుధాకర్, పరిపూర్ణ చారి, సందీప్, చాగంటి రాములు, తండ సంపత్, పోగాకుల రమేష్, ఏర్పుల మహేందర్, బట్టు మధు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉంద్రాతి చిరంజీవి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పరామర్శించారు. ఆదివారం ఆయన ఇంటికి వెళ్లిన రెడ్యా నాయక్ మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్యా నాయక్ వెంట వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అయూబ్ , గ్రామ నాయకులు జయపాల్ రెడ్డి, గాదె వెంకట్ రెడ్డి, నూక అశోక్, పిట్టల ధనంజయ్, లక్ష్మీనరసి, సుధాకర్ రెడ్డి, దూదపాక వెంకన్న తదితరులు ఉన్నారు.





ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రంస్టేషన్ జెడ్పీ హైస్కూల్ 2004-05 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అమినాపురం రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని సూచించారు. పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందన్నారు. అనంతరం హెచ్ఎంతోపాటు ఆ బ్యాచ్ బోధించిన ఉపాధ్యాయులు ఉప్పల వీరయ్య, మరింగంటి రామానుజాచారి, శాలువా వెంకటయ్య, పెండెం రాజవీరు, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి, సాయిలు, బండారు మధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్లవి, రమేష్, ప్రవీణ్, అక్బర్, రాజు, యాకయ్య, సాగర్, సంతోష్, బాలునాయక్, కుమారస్వామి, మల్లేష్, ధనశేఖరాచారి, ఓ.కవిత, సరిత, జులేఖ, చందన, జె.కవిత, పి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని గుర్తూరు గ్రామ జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో 1986-87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం పాఠశాలలో గత స్మృతులను గుర్తు చేసుకొని గురువు గడల యాకయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేగురు వెంకన్న, గుమ్మడవెల్లి మనోహర్, మేరుగు మల్లేశం గౌడ్, కూరపాటి శ్రీనాథ్, లభిశెట్టి రవీందర్, పంజాల అశోక్, ఉమ్మ గాని సంపత్, మెరుగు ఎల్లగౌడ్, ఎం.సోమేశ్వర్, సుగుణ చారి, కాశీ జగన్నాథ్, సోమయ్య, గుంటుక వెంకన్న, సత్తార్, అబ్దుల్ రహిమాన్, శంకర్, కృష్ణమూర్తి, టి.వెంకన్న విద్యార్థులు పాల్గొన్నారు.

దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ : కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్








నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రం దశాబ్ది కాలం పూర్తి చేసుకుని అభివృద్ధి పథంలో పయనిస్తుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అమరవీరుల స్తూపంవద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.రాష్ట్ర సాధన అమరులైన వారిని స్మరించుకుంటూ, జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవో ఎల్.అలివేలు తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ రుణం తీర్చుకోలేనిది : మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటుందని మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. డీసీసీ అధ్యక్షులు జేన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఆదివారం మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బలరాం నాయక్ ముఖ్యాతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆనాడు తల్లి సోనియా గాంధీ లేకపోతే ఈనాడు తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో అన్ని వర్గాలను గౌరవిస్తూ అద్భుతంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్స్ విజయలక్ష్మి, హరి, నాయకులు నేరుటి సురేష్, బెల్లంకొండ శ్రీనివాస్, ఆరేంద్ర వెంకటేశ్వర్లు, బాలు చౌహాన్, నీరుటి లక్ష్మీనారాయణ, గుగులోతు వెంకట్ నాయక్, పింగ్రాల రాందాస్, చెన్నూర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో జడ్జి సరిత...

తొర్రూరు : రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత పాల్గొని పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ, రాష్ట్రీయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఘనపురం రామకృష్ణ, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, వల్లపు ఐలోని, నర్కుటి గోపాల్, జెల్ల భాస్కర్, కలువకొలను జనార్ధన్ రాజు, బొర్రా కుమార్,తొర్రూరు, నరసింహులపేట, దంతాలపల్లి ఎస్సైలు జగదీష్, సతీష్, కర్నాకర్‌లు, కోర్టు, పోలీసు సిబ్బంది, క్లర్కులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కమిషనర్ శాంతికుమార్ పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, ఏఈ రంజిత్, మేనేజర్ కట్టస్వామి, కౌన్సిలర్ భూసాని రాము, తునం రోజా, సంగీత రవి, పేర్ల యమునా జంపా, సునీత జై సింగ్, నరుకుటి గజానంద్, చకిలీల అలివేలు, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి నాగరాజ్, గూగులోత్ శంకర్, బిజ్జల మాధవి అనిల్, కో ఆప్షన్ సభ్యులు కుర్ర కవిత శ్రీనివాస్, గుండాల ఏకాంత నరసయ్య, మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్లు. ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, 1వ వార్డు కౌన్సిలర్ భూసాని రాము, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, నల్లమాస సమ్మయ్య,ధర్మారపు మహేందర్, సురేందర్ రాజు, వెంకన్న యాదవ్, యాకయ్య, ఎర్ర వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్, మల్లారెడ్డి, సోమిరెడ్డి, బాలకృష్ణ, చిట్టిమల్ల మహేష్, భూతం భరత్, సాగర్, రెడ్యానాయక్, రాంబాబు, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

తెలంగాణ రాష్ట్రంలో అమరులు చేసిన త్యాగం వెలకట్టలేనివని ఏఐటీయూసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ ఓమ బిక్షపతి అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా, సీపీఐ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం అవి సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, ఏఐవైఎఫ్ మండల నాయకులు కోటగిరి కాంతం తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏఎస్ఐ గుంటుక యాకన్న, పోలీస్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోడిచింతల రాజు, సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో పార్థసారథి, సిబ్బంది,ఐకెపి వెలుగు కార్యాలయంలో మయూరి మండల సమైక్య అధ్యక్షురాలు పెరుమల్ల కవిత, ఏపీఎ వరదయ్య, సునీత సిసిలు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ వంశీకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కవిరాజు, ప్రభుత్వ హైస్కూల్లో జాఫర్, ప్రధానోపాధ్యాయుడు సాయిలు జెండాలు ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా జెండా ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయని సత్యపాల్ రెడ్డి, జిల్లా నాయకులు బాలాజీ నాయక్, లక్ష్మారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఎగరవేశారు. మండల కేంద్రంలో పట్టణాధ్యక్షుడు రత్నపురం యాకయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మద్ది రాజేష్, రావుల సతీష్, కాలేరు మల్లేష్, కుమ్మరికుంట్ల మౌనేందర్, మాజీ ఎంపీటీసీ నరేష్, మల్లేష్, వెంకటేశ్వర్లు, వారిపల్లి ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మండలంలోని అన్ని గ్రామాలలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో, వివిధ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావనకు వేలాదిమంది ప్రాణ త్యాగమే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందన్నారు. నాటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో పాల్గొన్న ఉద్యమకారులు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, తెలంగాణ ఉద్యమ నాయకులు, వివిధ పార్టీల నాయకులు వేడుకలలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో...

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కురెళ్ళి సతీష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, దేవులపల్లి వెంకన్న, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, గుజునూరి బాబురావు, కొట్టం మహేందర్, మహిళ అధ్యక్షురాలు ఒరే కవిత, వల్లముల మురళి, పరు పాటి రాజేందర్ రెడ్డి, సందీప్, అజయ్, ఖలీల్, చరణ్, యాకన్న, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, కేసముద్రం విద్యా వనరుల కేంద్రం, తహసీల్దార్, ఎంపీడీవో, మండల కాంగ్రెస్ కార్యాలయం, అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ చైర్మన్ ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, నాయకులు తరాల వీరేష్, బండారు దయాకర్, మండలంలోని గ్రామపంచాయతీలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఐయ్యారం : మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల ప్రజా పరిషత్, పోలీస్ స్టేషన్, అటవీశాఖ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకల సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ బానోతు రాము నాయక్, సొసైటీ డైరెక్టర్లు గాడిదల కేతమల్లు, కసనబోయిన శ్రీను, తగిరా సత్తిరెడ్డి, తెల్లబోయిన లింగయ్య, వల్లాల వెంకన్న, కత్తి రాధాకృష్ణ, మద్దునూరి లింగయ్య, చల్లగుండ్ల గోపయ్య సూరం సుధాకర్ రెడ్డి, భూక్య రవి నాయక్, బానోతు సుధాకర్ నాయక్, చల్ల గోవర్ధన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, జిల్లా నాయకులు ఆంగోత్ శ్రీకాంత్, ఏనుగుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : మరిపెడలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ సైదులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజవత్ శారద రవీందర్ నాయక్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ శోభన్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గుగులోతు సింధూర, పోలీస్ స్టేషన్‌లో సిఐ హతీ రామ్, ఎస్సైలు బెహరా బాబా, గంద్ర సంతోష్, ఎలక్ట్రిసిటీ ఏడిఈ ఆఫీస్‌లో లోకనాథ్ రెడ్డి, ఎఇ ఇరిగేషన్ కార్యాలయంలో ఈఈ సుదర్శన్ రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత, మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం రాములు, ప్రభుత్వ, ప్రవేట్, కార్యాలయాలతోపాటు పలు విద్యా సంస్థలలో తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి, ఎంపీడీవో రేవతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్, మున్సిపల్స్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ గాదే అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, వార్డు కౌన్సిలర్లు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, పరశురాములు, భిక్షం, కౌసల్య గణేష్, ఉపేంద్ర, శ్రావణి భద్రయ్య రేఖ లలిత వెంకటేశ్వర్లు, సుజాత వెంకన్న, ఊరుకొండ శ్రీనివాస్, కిషన్, శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తాజోద్దీన్, జిల్లా నాయకులు అప్సర్, ఆర్ఐ నంద నాయక్, వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్, సూపరింటెండెంట్ శేషయనం, ఏపీఒ మంగమ్మ, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షులు కాలం శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టులు, మండలంలోని 44 గ్రామాలలో ఆయా గ్రామపంచాయతీలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను నిర్వహించారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో...

ప్రజా తెలంగాణ లక్ష్యమే సాధనగా పనిచేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, పట్టణాధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా నాయకులు అప్సర్ పాషా, అప్జల్, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, అలవాల ఉపేందర్, బి.వెంకటేశ్వర్లు, పట్టణ నాయకులు వెంకటసాయి, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండలంలోని తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వల్లూరి పద్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్‌హెచ్ఓ ఝాన్సీ, తహసీల్దార్ కార్యాలయంలో మహబూబ్ అలీ, గ్రామపంచాయతీలో ఎంపివో యాకయ్య, పశువైద్యశాలలో లక్ష్మి, జాతీయ జెండా ఆవిష్కరించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని ఆదివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షుడు బత్తెం రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ నేతృత్వంలో విగ్రహ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి సుదగని నాగేష్, నాయకులు రంగారెడ్డి, దొంగరీ నర్సయ్య, బిక్కు, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్ పాషా, కోఆప్షన్ మెంబర్ మీర్జా మోసిన బెగ్, మండల యూత్ అధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి దాసరి రాజు, జీవన్, బొల్లు యాకన్న, మెతుకు రాజేశ్వర్ రెడ్డి, మోహన్, భద్రయ్య, వేంకట్యి, అదం, సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అమరులకు అంజలి ఘటించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు, పలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు.

గార్ల : రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా స్థానిక రక్షకభట నిలయంలో ఎస్సై జీనత్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌వో రవీందర్,ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి బట్టు నాగరాజు, సిహెచ్‌సి హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ రమేష్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, గార్ల పంచాయతీ కార్యాలయంలో ఎంపిడివో మంగమ్మలతో పాటు అయా పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ,డిప్యూటీ తహశీల్దారు సుధాకర్, ఆర్ఐ రామకృష్ణ,వైద్య అధికారులు రాజ్ కుమార్ జాదవ్,జ్యోతి,అధికారులు ఎస్.వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, సజన్ స్వరూప్, రజిని, నంది లాల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

స్థానిక నెహ్రూ సెంటర్‌లో జాతీయ జెండాను అ పార్టీ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, నాయకులు శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, బి.నాగేశ్వరరావు, ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, జి.శ్రీను, బి.హతిరాం, బి.సుందర్, ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండల వ్యాప్తంగా ఆదివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఆయా పార్టీ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎస్సై మహేష్, ఏపీఎం రమణాచారి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీజేపీ మండలాధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్, ఏఈవోలు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రానికి చెందిన ఉద్యమకారులు సుంకరి మురళీధర్, బోగోజు రత్నవిలాచారిలను కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు.

గూడూరు : తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్వేత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాలు నాయక్, గూడూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ బాబురావు, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ బిక్షపతి, డివిజనల్ అటవీ శాఖ కార్యాలయంలో డిజినల్ అధికారి చంద్రశేఖర రావు, గూడూరు ఆటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ సురేష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి రాకేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుమన్, దామరవంచ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ముత్తయ్య, జ్యోతి రావు పూలే పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్వేత, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో స్పెషల్ ఆఫీసర్ సునీత, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి యమునా, తీగల లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాంబాబు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెంట్ వీరన్న, వివిధ శాఖల సిబ్బంది, అన్ని గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్లు జండా ఆవిష్కరణ చేశారు.

గంగారం : మండల కేంద్రంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఇర్ప సూరయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, జేజ్జరి నరసయ్య, గుట్ట నరసయ్య, దుర్గం సాంబయ్య యూత్, మండలం నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జనగాం రవి పాల్గొన్నారు.














బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలసి అంబేద్కర్ సెంటర్లో టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మాజీ సీఎం కేసీఆర్ అలుపెరగని పోరాటం చేశారని, నాడు తెలంగాణ ఉద్యమంలో నీరు, నిధులు, నియామకాల ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాలు బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ కష్ట ఫలితమే తెలంగాణ సాధ్యమైందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి విరుద్ధంగా పరిపాలిస్తుందని తెలంగాణ రాష్ట్ర ముద్రలో కాకతీయుల తోరణాన్ని, చార్మినార్ గుర్తులను తొలగించే ప్రయత్నం సరికావని, ఇప్పటికైనా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం మీద బురదజల్లే ప్రయత్నాలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి గండు నాగన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, పింగిలి శ్రీనివాస్, గుండ్రపల్లి దేవేందర్, నవనందుల శ్రీనివాస్, గాడుదుల రాజన్న, రమేష్, రజనీకాంత్, శ్రీకాంత్, రాజేష్, వీరేందర్, శ్రీశైలం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు... డుమ్మా కొట్టిన పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-దంతాలపల్లి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాష్ట్ర మంతటా ప్రతి గ్రామ పంచాయతీలో జాతీయ జెండాను ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దంతాలపల్లి మండల కేంద్రంలో పంచాయతీ సెక్రటరీ జి.లక్ష్మీకాంత్ ప్రభుత్వ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా జెండా ఆవిష్కరణ వేడుకల్లో డుమ్మాకొట్టి పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా కార్యక్రమానికి సంబంధించి తూతూ మంత్రంగా నిర్వహించారు. కొత్త ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆవిర్భావ వేడుకలను నిర్లక్ష్యం చేశారు. ఈ వేడుకల్లో ఉద్దేశపూర్వకంగానే పంచాయతీ కార్యదర్శి హాజరు కాలేదు. ప్రజల్లో కొత్త ప్రభుత్వాన్ని చులకన చేయాలని ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడు. ఇలాంటి వైఖరి కలిగిన అధికారుల మీద తక్షణమే చర్యతీసుకోవాలని దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పొన్నొటి బాలాజీ, దంతాలపల్లి ఎంపిటిసి నెమ్మది యాకన్న, మాజీ సర్పంచ్ సుస్మిత రవీందర్, మాజీ ఉపసర్పంచ్ శిరీష వీరన్న, ఉద్యమకారులు ధర్మారపు వెంకన్న, కొమ్ము వాసు, దర్శనాల సాయి, సాధు బిక్షం రెడ్డి, కందగట్ల వెంకన్న, సోమవారపు నెహ్రూ, తదితర నాయకులు ఉద్యమకారులు ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్



పట్టణంలోని గోపాల్‌నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆదివారం జిల్లా విద్యాశాఖాధికారి రామారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులలో భాగంగా పాఠశాలకు నిర్దేశించిన పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లుకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ విత్తనాల సుధాకర్, ఉపాధ్యాయురాలు శివరంజని పాల్గొన్నారు.

6న వాహనాల వేలం పాట : ఆర్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న అపరిచిత, గుర్తు తెలియని వాహనాలు, పోలీస్ వాహనాలకు చెందిన టైర్లు, బ్యాటరీలు, విడి సామాగ్రి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఈ నెల 6న వేలం పాట వేయడం జరుగుతుందని, ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఎస్పీ కార్యాలయ ఆర్ఐ బి.సోములు నాయక్ తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల ఎంటిఒ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఎంఆర్‌పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడికి మాతృ వియోగం

నవతెలంగాణ-గార్ల

ఎంఆర్‌పిఎస్ మాజీ ఖమ్మం జిల్లా మొదటి అధ్యక్షులు పాలడుగు శ్రీను తల్లి పాలడుగు దర్గమ్మ (75) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మండలంలోని రాంపురం గ్రామంలో ఆదివారం మృతి చెందారు. దర్గమ్మ మృతి పట్ల సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ,పలువురు సంతాపం తెలిపారు.

రోగులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు

సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని డిప్యూటీ డిఎంహెచ్‌వో గుండాల మురళీధర్ అన్నారు. స్థానికులు పారుపల్లి అప్పయ్య 20వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మాసిస్ట్ పారుపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని, కాలం చేసిన వారి జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అవసరమని తెలిపారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఫార్మసిస్ట్ పారుపల్లి మహేష్ ప్రతి ఏడాది జన్మనిచ్చిన తండ్రి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మీరాజ్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ నందన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గాలి,వాన బీభత్సం

నేలకొరిగిన చెట్లు -లేచిపోయిన ఇంటి పై కప్పులు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో ఆదివారం సాయంత్రం భారీగా గాలి, వాన బీభత్సంతో రాపల్లికోట, సూరారం, మహదేవ్‌పూర్, కాలేశ్వరం, అన్నారం గ్రామాల్లో మామిడి, జామ తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో పాటు ఇండ్లపై కప్పులు లేచిపోయి పలువురు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్‌కు అంతరాయం కలిగింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిపోయింది. తునికాకు కల్లాలోని తుకానికి మొత్తం గాలికి కొట్టుకుపోయి భారీ నష్టం జరిగిందని కాంట్రాక్టర్లు తెలిపారు. నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవపూర్‌లో 2024-2025 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రిన్సిపల్ జన్ను విజయ కుమార్ ప్రచార కర పత్రాల ఆవిష్కరించి అవ గా హన కల్పించారు. కళా శాలలో ఉన్న వివిధ కోర్సులను, కళాశాల ప్రత్యేకతలను విద్యా ర్థులకు వివ రించారు. ఈ కార్య క్రమంలో దోస్త్ కోఆర్డినేటర్ వేముల రమేష్‌తో పాటు కళా శాల అధ్యాపకులు, అధ్యా పకేతర బందం పాల్గొన్నారు.





ఎరువుల దుకాణాల్లో ఏడీఏ తనిఖీ

నవ తెలంగాణ-మొగుళ్లపల్లి

మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ ఏడీఏ, టాస్కోర్స్ అధికారి నరసింగం ఆదివారం తనిఖీ చేసి విత్తనాల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. గడువు ముగిసిన విత్తనాలు,లేబుల్స్ లేనివి, లూజ్ విత్తనాలు, నిల్వ ఉంచిన విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీలర్లు నడుచుకొని ఎరువుల, విత్తనాల ధరల పట్టికను ఏర్పాటు చేసి లైసెన్స్ వివరాలు నమోదు చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి ఉన్నారు.



బడిబాట కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా మండలంలోని మొట్లపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో బడిబాట కార్యక్రమం కరపత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. కుమారస్వామి ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు చిలుకూరి కరుణ, కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శి సుజాత, ఉపాధ్యాయ బందం గ్రామ ప్రముఖులు ఆవిష్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల యొక్క ప్రగతిని పదవ తరగతి లో 100శాతం ఫలితాలు సాధించామని, ఈ విద్యా సంవత్సరం జాతీయస్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కి నలుగురు ఎంపికయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు.సదానందం ఉపాధ్యాయులు,నరసింహ స్వామి, సంపత్ కుమార్, వీరయ్య .ఉమారాణి, గ్లోరీ రాణి, రవీందర్ .శ్రీధర్ స్వామి, మధుసూదన్, రాజయ్య, రవి ప్రసాద్,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ గణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శ్రీహిత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నగరంపల్లి గ్రామానికి చెందిన ఫిజీషియన్ డాక్టర్ పాశం నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, థైరాయిడ్, షుగర్, పరీక్షలు ఫైబ్రో లివర్ స్కానింగ్, ఈసీజీ, తదితర పరీక్షలను చేశారు. వచ్చిన రోగులకు పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేశారు. దాదాపు కార్యక్రమానికి వైద్యులు జనరల్ సర్జన్. గుండె వైద్య నిపుణులు. ఎండో కైనకాలజిస్ట్. జనరల్ ఫిజీషియన్. తదితర డాక్టర్లు హాజరయ్యారు.



విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

నవతెలంగాణ-చిట్యాల

విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని చల్లగరిగ గ్రామంలో ఆదివారం జరిగింది. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన కర్రే మహేందర్‌రెడ్డి కి చెందిన ఆవు గడ్డి మేయడానికి వెళ్లి 11కేవి వైరు తగిలి మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగి తన ఆవు మతి చెందినట్లు రైతు తెలిపారు అనేక సందర్భాల్లో కరెంట్ వైర్లు తెగి పడ్డాయాని అధికారులకు చెప్పిన వినిపించుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. గ్రామంలో లైన్‌మేన్, హెల్పర్లకు ఎన్నిసార్లు చెప్పిన పెడచేవినా పెడుతున్నారని, ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఫోన్ చేస్తే అస్సలు స్పందన లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

'అధికారులపై ఆరోపణలు మానుకోవాలి'

నవతెలంగాణ-గణపురం

నిజాయితీగా పనిచేస్తున్న అధికారులపై నిందలు వేయడం మానుకోవాలని కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ డిమాండ్ చేశారు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్లు తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఉన్నత అధికారిగా పని చేస్తున్న బీసీ సంక్షేమం, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్ గ్రూప్ వన్ ఆఫీసర్ మల్లయ్య బట్టుపై ఆధారాలు లేకుండా నిందలు వేయడం సరికాదన్నారు.

అమరుల త్యాగాలకు సార్ధకతను చేకూర్చాలి







జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి

అంకిత భావంతో, సేవాభావంతో పని చేసి అమరుల త్యాగాలకు సార్ధకతను చేకూర్చాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపానికి, ప్రొఫెసర్ జయశంకర్ జయశంకర్ విగ్రహానికి ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పోలీసులచే గౌరవ వందన స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదేండ్లు నిండాయని అన్నారు.అందుకే జిల్లా అంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పించారు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతూ దేశంలో అందరి దష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా, పెద్దలందరికీ పేరు పేరునా ప్రణామాలు తెలిపారు. శాసనసభ, పార్లమెంటు, శాసనమండలి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ ప్రక్రియకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నామని అన్నారు.జిల్లా సమగ్రాభివద్ధిలో భాగస్వాములైన ప్రజలను, అధికారులను, అనధికారులను పాత్రికేయులను ఈ సందర్భంగా అభినందించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన తెలంగాణ ఉద్యమ పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు వత్తినే దైవంగా పనిచేయాలి : ఎస్పీ

పోలీసులు వత్తిని దైవంగా భావించి పనిచేయాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొనీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... జిల్లా ప్రజలు, పోలిసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి : ఎమ్మెల్యే గండ్ర

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం వరకు ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని, అక్కడ జయశంకర్ సార్ విగ్రహానికి సింగరేణి జీఎం తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఇతర అధికారులతో కలిసి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం పెట్టి అమరవీరులకు నివాళులర్పించారు.పక్కనే ఏర్పాటు చేసిన సభలో పాల్గొని తెలంగాణ ఉద్యమ కారులకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. సబ్బండ వర్గాలు సమష్టిగా, స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొన్నా యని గుర్తు చేశారు. రాస్తారోకోలు, సకల జనుల సమ్మెలో ఉద్యోగుల పెన్‌డౌన్, విద్యార్థుల తరగతుల బహిష్కరణ, వంటావార్పు, కళాకారుల ఆటాపాటలతో ధూంధాంలు ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిలిపారని కొనియాడారు. కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గానికీ న్యాయం జరగలేదన్నారు. నేడు సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్య పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేండ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

గణపురం : మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్‌లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ద ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరులకు నివాళులు అర్పించి, వారి త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివా

టేకుమట్ల : మండల కేంద్రంలోని కార్యాలయాలతో పాటుగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు సిబ్బంది, గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణకు తలమానికం సింగరేణి సంస్థ

- ఏరియా 2024-25 ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి 74శాతం
- భూపాలపల్లి ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్
- సింగరేణి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి సంస్థ తలమానికమని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం తెలంగాణ రన్, తెలంగాణ తల్లి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జీఎం కార్యాలయంలో హబీబ్ హుస్సేన్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. సాయంత్రం సింగరేణి రెస్క్యూ స్టేషన్లో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో సింగరేణి ఉద్యోగుల పాత్ర ప్రత్యేకమని గుర్తు చేశారు. ఏ ఏడు కాఏడు ప్రభుత్వ, ప్రైవేటు అవసరాలకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సంస్థ నిర్దేశించుకుంటూ ప్రగతి పథంలో దూసుకుపోతుందని సగర్వంగా తెలిపారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తేకాకుండా, అనుబంధ పరిశ్రమలపై కూడా దష్టి సారించిందని దానిలో భాగంగా థర్మల్ విద్యుత్ ,సోలార్ ఉత్పత్తి పై దష్టి కేంద్రీకరించి 235 మెగావాట్ల ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పడమే కాకుండా 1000 మెగావాట్ల ఉత్పత్తి దిశగా అడుగులేస్తుందని వివరించారు. సింగరేణి సంస్థ ప్రమాద రహిత బొగ్గు ఉత్పత్తికి పాటుపడుతూ, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 3 ఓపెన్ కాస్ట్ గనులతో పాటు, ఒరిస్సాలోని నైనిటాల్ బ్లాక్‌ను కూడా ప్రారంభించబోతున్నామని వివరించారు. భూపాలపల్లి ఏరియా విషయానికి వస్తే 2024-25 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యంలో ఇప్పటివరకు 74శాతం సాధించడం జరిగిందని సింగరేణి వ్యాప్తంగా సంస్థ లక్ష్యంలో 94 శాతం ఉత్పత్తి సాధించినట్టు తెలిపారు. భూపాలపల్లి ఏరియా గత ఆర్థిక సంవత్సరం తో పోలిస్తే మెరుగైన ఫలితాలు సాధించిందని, 145 కోట్ల రూపాయల నష్టాన్ని పూడ్చుకోగలిగిందని తెలిపారు. ఏరియాలో ఉద్యోగుల హాజరు శాతం, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల పదవీ విరమణ, పాత ఎస్డీఎల్ యంత్రాల పనితీరు, ఇసుక కొరత కారణంగా ఉత్పత్తిలో వెనుకబడడం జరిగిందని, ఏరియాలో 1507 మంది మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్ కాగా 1269 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిందని వివరించారు. అనంతరం ఏరియా ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఆకట్టుకున్నాయి.

సంజీవరావుకు ఎమ్మెల్యే గండ్ర సత్తెన్న సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ ఉద్యమకారుడు, కళాకారుడు రచయిత, కవి కొలుగూరి సంజీవరావును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం సంజీవరావును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో ఏ కార్యక్రమం మొదలు పెట్టినా జయజయహే తెలంగాణ పాట పాడి మాటజెప్పి సకల జనుల సమ్మెలో పాల్గొని సంబద్ధవర్గాలను ఐక్యం చేశారని గుర్తు చేశారు. ధూం ధాం కార్యక్రమాల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వడుప్సా విద్యార్థులతో నిరాహార దీక్షలు చేపట్టారని తెలిపారు. దీక్ష శిబిరాలలో ఉత్సాహంగా ఉల్లాసంగా తన వాఖ్యాలను పలుకుతూ వ్యాఖ్యాతగా సంజీవరావు వ్యవహరించారనీ పొగిడారు. ఉద్యమంలో సంజీవరావు పాడిన పాటలు స్ఫూర్తి దాయకం అని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జేఏసీ నాయకులు పైడిపల్లి రమేష్, కో కన్వీనర్ జోగుల సమ్మన్న, దేవన్, చల్లూరి సమయ్య, కే రాజయ్య ఉన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది అమరుల య్యారని వారి ఆశ ఆశయ సాధనకు కృషి చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్క రించారు ఈ సందర్భంగా ఆమె మాటా డుతూ... నీళ్ల నిధులు నియామకాల కొరకు అనేక ఉద్యమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, పురపాలక సంఘ కార్యాలయపు అధికారులు సిబ్బంది, మెప్మా సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





పదో తరగతి టాపర్‌కు సన్మానం

నవతెలంగాణ-గణపురం


మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన డి వైష్ణవిని ఆదివారం సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కష్ణ కరస్పాండెంట్ పబ్బు శివ శంకర్ డైరెక్టర్లు యాదగిరి జగన్ రెడ్డి పాఠశాల ఆవరణలో విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రులను సన్మానించారు.



పిడుగుపాటుకు ఆవు మృతి

నవతెలంగాణ-చిట్యాల

పిడుగుపాటుకు ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో ఆదివారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన అన్న రాయమల్లు జెర్సీ ఆవు ఇంటి వెనకాల ఉన్న పేరట్లో కట్టి వేశాడు. ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గురై ఆవు అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు చెప్పారు. ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని, తనకు జరిగిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని బాధిత రైతు వేడుకున్నారు.



కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి

- నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపుకి 14 టేబుల్స్
- ఉదయం 8 గంటల నుంచే ఓట్ల లెక్కింపు ప్రారంభం
- మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ హైస్కూల్‌లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మే 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేశామని ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. ఈనెల 4న జరగనున్న కౌంటింగ్ ఏర్పాట్లలో భాగంగా ఆదివారం సోషల్ వెల్ఫేర్ హైస్కూల్‌ను సందర్శించి ఏడు నియోజక వర్గాల కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. మీడియా సెంటర్ ఏర్పాట్లు,వాహనాల పార్కింగ్, శానిటేషన్, త్రాగు నీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల ఓట్ల ఫలితాలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కౌంటింగ్ ఏర్పాట్లలో 14 టేబుల్స్,130 రౌండ్ల వారీగా ఈవీఎంల ద్వారా ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ కౌంటింగ్ ప్రక్రియలో 440 మంది ఉన్నారు. అందులో సూపర్వైజర్స్, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు,సపోర్టింగ్ సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొన నున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ ననుసరించి 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, మూడు అంచెల భద్రత వ్యవస్థ నడుమ భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించుటకు ఎన్నికల యంత్రాంగం సర్వం సిద్దం చేసిందని వారు అన్నారు. ఏజెంట్లు వారికి జారీ చేసిన పాసులు వెంట తీసుకొని రావాలని, ఫోన్లు డిపాజిట్ కేంద్రాల్లో అప్పగించాలన్నారు. ఈ కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, ఆర్డీవో అలివేలు, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, సిపివో సుబ్బారావు, జెడ్పీ సిఇఓ నర్మద, ఏడీ గ్రౌండ్ వాటర్ సురేష్, సంబంధిత అధికారులు, రెవెన్యూ యంత్రాంగం పాల్గొన్నారు.